20 . 10. 2025
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దిన పత్రిక
సోమవారం | రంగారెడ్డి , నల్లగొండ
సంపుటి :07 సంచిక : 142 , పేజీలు : 12 వెల:రూ.5/-
SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH
www.velthuru.com
velthuru Newspaper



## రాష్ట్ర ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు






## బీఆర్ఎస్ ఓటమికి ధరణి చట్టమే కారణమన్న సీఎం రేవంత్

# తెలంగాణలో ప్రతీ పోరాటం భూ పోరాటమే

- కొంతమంది దొరల కోసమే ధరణిని తెచ్చారని తీవ్ర ఆరోపణ
- ధరణిని రద్దు చేసి భూ భారతిని తీసుకొచ్చామని వెల్లడి
- ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్న ముఖ్యమంత్రి
- సర్వేయర్లు బాధ్యతగా ఉండి రైతులకు సాయం చేయాలని సూచన
- గత ప్రభుత్వంపై సీఎం విమర్శలు గుప్పిం సీఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 19 :**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ పతనానికి ధరణి చట్టమే ప్రధాన కారణమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ ఒక్క చట్టం వల్లే బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిందని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో సర్వేయర్లకు లైసెన్సుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. కొంతమంది దొరలు భూములపై పెత్తనం చెలాయించేందుకే గత ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తమ పార్టీ గెలుపునకు చాలా కారణాలు ఉండవచ్చని, కానీ బీఆర్ఎస్ ఓటమికి మాత్రం ధరణి మాత్రమే కారణమని ఆయన అన్నారు. తాము అధికారంలోకి వస్తే ధరణి నుంచి ప్రజలకు విముక్తి కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చామని గుర్తుచేశారు. ఆ మాట ప్రకారమే, అధికారం చేపట్టిన వెంటనే ధరణిని రద్దు చేసి 'భూ భారతి' అనే



## యాదవోంకా ఖదర్.. హైదరాబాద్ సదర్

- యాదవ సోదరులు నమ్మకానికి మారుపేరు
- హైదరాబాద్ అభివృద్ధికి యాదవుల చేయూత అవసరం
- సదర్ ఉత్సవలలో సీఎం రేవంత్ రెడ్డి



# ప్రజల కోసం పనిచేయండి ప్రభుత్వ ఆశయం నెరవేర్చండి

- లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకంతో
- తెలంగాణ ప్రజలకు ప్రభుత్వం దీపావళి కానుక
- లైసెన్స్‌డ్ సర్వేయర్లకు మంత్రి పొంగులేటి సూచన

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 19 :**

దశాబ్దాల తరబడి తీవ్ర అసంతృప్తితో ఉన్న తెలంగాణ రైతాంగానికి లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకం రూపంలో రాష్ట్ర ప్రభుత్వం దీపావళి





కానుకను అందించిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం నాడు శిల్ప

# 'జూబ్లీహిల్స్'లో ఓట్లు చీల్చేందుకే బీఆర్ఎస్ ఈ ఎత్తుగడ వేసింది

- మరింత వేడెక్కిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వాతావరణం
- బీజేపీ-బీఆర్ఎస్ కుమ్మక్కయ్యాయంటూ రేవంత్ రెడ్డి విమర్శలు
- లోక్‌సభ ఎన్నికల్లోనూ ఇదే వ్యూహం అమలు చేశారన్న సీఎం
- రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక సభలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 19 :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మాటల యుద్ధం మరింత ముదిరింది. విపక్షాలపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ కుట్ర రాజకీయాలకు పాల్పడుతోందని, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరగబోయే ఉప ఎన్నికలో బీజేపీతో ఆ పార్టీ లోపాయికారీ ఒప్పందం చేసుకుందని తీవ్ర ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ఓట్లను చీల్చేందుకే బీఆర్ఎస్ ఈ ఎత్తుగడ వేస్తోందని ఆయన





విమర్శించారు. ఆదివారం చారిత్రక చార్మినార్ వద్ద జరిగిన రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ బీజేపీతో

## ఒక్కో దీపాన్ని వెలిగిస్తూ చీకటిని తరిమేసే దీపాల పండుగ దీపావళి

- ఈ దీపావళి ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపాలి
- రాష్ట్ర ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు
- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 19:**



ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి.

## రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

**- మంత్రి పొన్నం ప్రభాకర్**



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 19:**

అంధకారాన్ని పారద్రోలే మహా పర్వదినమైన దీపావళి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు. ఈ దీపావళి పండుగ ప్రతి ఇంట్లో ఆనందం, శాంతి, ఐక్యత మరియు అభివృద్ధి దీపాల వెలుగుల వలె విరజిల్లాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రజలంతా ఆరోగ్యంగా, సుఖ సంతోషాలతో సమృద్ధిగా ఉండాలని ఆ అమ్మవారిని ప్రార్థిస్తున్నా. ఈ దీపావళి పండుగ వెలుగులు మన రాష్ట్రానికి మరింత వెలుగులు తెచ్చేలా, అభివృద్ధి పథంలో ముందుకు నడిపేలా మారాలని ఆశిస్తున్నాను. ప్రజలంతా కుటుంబ సభ్యులతో కలిసి ఈ పర్వదినాన్ని సురక్షితంగా, సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటున్న. ప్రతి ఇంట్లో పిల్లలు టపాసులు కాల్చే సమయంలో ప్రమాదాలు జరగకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్న.



## సమాజ్ అభివృద్ధికి పాటుపడాలి

- కులస్తులు ఎంతో నమ్మకంతో గెలిపించిన నూతన కార్యవర్గ సభ్యులు ఖత్రి సమాజ్ అభివృద్ధికి పాటుపడాలి
- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు అక్టోబర్ 19:**

ఆదిలాబాద్ జిల్లా సోమవంశీయ సహస్రార్జున క్షత్రియ (ఖత్రి) సమాజ్ అధ్యక్షునిగా బీజేపీ నేత ఆదిత్య ఖండేష్కర్, ప్రధాన కార్యదర్శిగా

## పప్పుదినుసు వంగడాల విత్తనం పంపిణీకి మంత్రి తుమ్మల ఆదేశాలు

- *ఒక్కొక్క పథకాన్ని తిరిగి పునరుద్ధరిస్తామని చెప్పిన మాట దిశగా గతవారం జాతీయ నూనె గింజల మిషన్ ఆరంభం*
- *ఒకవైపు వానాకాల పంటల కొనుగోళ్ల ప్రక్రియ మరోవైపు యాసంగి పథకాల అమలుపై పూర్తిస్థాయి సమీక్షలు*

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 19:**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కేంద్ర రాష్ట్ర వాటాలతో అమలు అయ్యే పథకాలన్నింటినీ ఒక్కొక్కటిగా పునరుద్ధరిస్తూ, గరిష్ట స్థాయిలో రైతుల ప్రయోజనం చేకూరేలా వ్యవసాయ మరియు ఉద్యాన శాఖలు చర్యలు చేపట్టాయని గౌరవ

## పం జ్యోతిః పరంబ్రహ్మ.. దీపం సర్వతమోపహమ్..

### దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన సీఎం చంద్రబాబు

దీపావళి పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలందరికీ



## రాజకీయ రంగ స్థలంలో ప్రజాస్వామ్యం గురించి వల్లె వేస్తూ..

- *మావోయిస్టులకు మద్దతిస్తున్న నేతలారా.. ఇదే మా హెచ్చరిక*
- *సాయుధ వర్గాలతో సంబంధాలను తెంచుకోండి లేనిపక్షంలో మీ గుట్టు బయటపడుతుంది*
- *ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో, అమిత్ షా మార్గదర్శకత్వంలో కేంద్ర సంస్థలు మావోయిస్టు నిర్మూలనకే పరిమితం కావడం లేదు*
- *అవినీతి, నేరం, ఉగ్రవాద సంబంధాల నెట్వర్క్‌ను సైతం వెలికి తీస్తున్నాయి*
- *దేశ భద్రతకు ముప్పుగా పరిగణించే వాళ్లు ఎవరైనా సరే తప్పించుకోలేరు*
- *కరుణ లేకుండా కఠిన చర్యలు తీసుకోబోతున్నాయి*
- *అంతర్గత భద్రత విషయంలో రాజీ లేదు*
- *తప్పువైపు నిలబడే వారెవరైనా సరే..పడిపోక తప్పదు*
- *కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన ట్వీట్*



**న్యూఢిల్లీ వెలుతురు అక్టోబర్ 19:**

## తెలంగాణలో ప్రతీ పోరాటం భూ పోరాటమే

కొత్త విధానాన్ని అమలులోకి తెచ్చామని ఆయన వివరించారు. ఉద్యోగ నియామకాల విషయంలోనూ గత ప్రభుత్వంపై సీఎం విమర్శలు గుప్పించారు. వారి హయాంలో టీజీపీఎస్సీ ఓ పునరావాస కేంద్రంగా మారిందని, ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో లీక్ అయ్యేవని ఆరోపించారు. కానీ తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు. కొందరు కావాలనే కోర్టుల్లో కేసులు వేసి నియామక ప్రక్రియను అడ్డుకుంటున్నారని, అయినప్పటికీ న్యాయపోరాటం చేసి అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు. త్వరలోనే గ్రూప్-3, గ్రూప్-4 నియామకాలు కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, లైసెన్సులు పొందిన కొత్త సర్వేయర్లను సీఎం అభినందించారు. చరిత్రలో భూమి కోసమే ఎన్నో యుద్ధాలు జరిగాయని, సర్వేలో చిన్న తప్పు జరిగినా ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. సర్వేయర్లందరూ బాధ్యతాయుతంగా పనిచేసి, రైతులకు అండగా నిలవాలని ఆయన సూచించారు.

## ఒక్కో దీపాన్ని వెలిగిస్తూ చీకటిని తరిమేసే దీపాల పండుగ దీపావళి

"ఒక్కో దీపాన్ని వెలిగిస్తూ చీకటిని తరిమేసినట్టుగానే.. మనుషుల్లో అజ్ఞానమనే చీకటిని తొలగిస్తూ..జ్ఞాన వెలుగులు నింపే దీపాల పండుగ దీపావళి" అని మంత్రి పేర్కొన్నారు. ఈ దీపావళి ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపాలనీ,ఆ లక్ష్మీదేవి కృపాకటాక్షాలతో ప్రతి ఇల్లు సకల శుభాలు, పాడి పంటలు,సిరిసంపదలతో, ఆయురారోగ్యాలతో వెల్లివిరియాలనీ ఆకాంక్షించారు. పిల్లలు,పెద్దలు పటాకులు కాల్చేటప్పుడు ప్రభుత్వం సూచించిన జాగ్రత్తలు పాటిస్తూ..ఈ దీపావళి పండుగ అత్యంత ఉత్సాహంగా జరుపుకోవాలని సూచించారు. రాక్షస సంహారంతో చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ పురస్కరించుకుని మరొక్కమారు ప్రజలకు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సమాజ్ అభివృద్ధికి పాటుపడాలి

బండేవార్ రాజ్ శ్రీనివాస్ గెలుపొందడంతో ఆదివారం నూతన అధ్యక్ష కార్యదర్శులను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందించారు. కుల సంఘాలు పటిష్టంగా ఉంటేనే సమాజంలో అన్ని కులాలు అభివృద్ధి చెందేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సమాజంలో అన్ని కులాలు అభివృద్ధి చెందేందుకు ఆస్కారం ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో ఖత్రి సమాజ్ నాయకులు, మహిళలు, బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు జోగు రవి. అశోక్ రెడ్డి.సన్నీ అర్జున్ పాల్గొన్నారు

## పప్పుదినుసు వంగడాల విత్తనం పంపిణీకి మంత్రి తుమ్మల ఆదేశాలు

వ్యవసాయశాఖ మంత్రివర్యులు తెలియజేశారు. గత ప్రభుత్వం రాష్ట్ర వాటా విడుదల చేయకపోవడంతో రాష్ట్ర రైతాంగం గత పదేళ్లలో దాదాపు 3000 కోట్ల మేర నష్టపోయిందని, కేంద్ర ప్రభుత్వాలు కూడా రాష్ట్రానికి కేటాయించిన అట్టి నిధులను తిరిగి అవే రాష్ట్రాలకు తరువాత కేటాయిస్తే కనీసం రాష్ట్రాల ప్రాథమిక హక్కులను, అట్టి రాష్ట్ర రైతలు ప్రయోజనాలను కాపాడే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పించినట్లు ఉండేదని, కానీ అలా చేయకపోవడంతో అప్పటి ప్రభుత్వ రాజకీయ దురుద్దేశాలకు రైతులు నష్టపోయాయరని గుర్తుచేశారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మాత్రం కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి వచ్చే నిధులను పూర్తి స్థాయిలో వాడుకోవాలని, దానికి తగ్గ రాష్ట్రవాటా నిధులు విడుదల చేసి మన రాష్ట్ర రైతులకు ఆర్థికాభివృద్ధికి పాటుపడాలని కృతనిశ్చయంతో ఉన్నారని మంత్రి తుమ్మల తెలిపారు. రైతుల ప్రయోజనాలే ప్రజా ప్రభుత్వానికి పరమావధి అని తెలిపారు. దానికి తగ్గట్లు ఆర్థిక వెసులుబాటు రాగానే ఒక్కొక్క పథకాన్ని పునరుద్ధరిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో వరితో పాటు పప్పుదినుసులు, నూనె గింజల సాగును కూడా పెంచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ పథకంలో భాగంగా ఈ యాసంగిలో 2.68 కోట్ల సబ్సిడీతో 19,397 ఎకరాలకు సరిపడా 5825 క్వింటాళ్ల శనగ విత్తనాలు 14 జిల్లాలలో పంపిణీకి వ్యవసాయశాఖ ఏర్పాట్లు చేసిందని మంత్రి తెలిపారు. గతవారం పంపిణీ చేసిన వేరుశనగతో పాటు కొద్ది పరిమాణంలో పొద్దుతిరుగుడు (83.78 క్వింటాళ్ల %అశ్రీష్ఘుఅ్ వఎ్షశ్రఎంబఅష్ట్ర%-1 ) హైబ్రిడ్ విత్తనాలను 74 క్వింటాల్ల కుసుమ విత్తనాలకు 45.41 లక్షల మొత్తాన్ని వినియోగించి సరఫరా చేయుటకు నిశ్చయించడమైనదని మంత్రి తెలిపారు. 2025-26 లొ 48.54 కోట్లతో జాతీయ ఆహార భద్రత పథకాన్ని అమలు చేస్తున్నామని, విత్తనాలతో పాటు ప్రదర్శన క్షేత్రాలు, విత్తనోత్పత్తి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు గౌరవ మంత్రి తెలియజేశారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన సీఎం చంద్రబాబు

హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త కాంతులు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, లోకకంటకుడైన నరకాసురుడిని శ్రీకృష్ణుడు, సత్యభామ సంహరించిన రోజుగా దీపావళికి ఎంతో ప్రాశస్త్యం ఉందని గుర్తుచేశారు. అజ్ఞానం అనే చీకటిని పారద్రోలి, జ్ఞానం అనే వెలుగును ప్రసాదించే పవిత్రమైన రోజు ఇదని ఆయన అభివర్ణించారు. "దీపం జ్యోతిః పరంబ్రహ్మ... దీపం సర్వతమోపహమ్ దీపేన సాధ్యతే సర్వమ్ సంధ్యా దీప నమోస్తుతే" అంటూ దీపం యొక్క ప్రాముఖ్యతను శ్లోకం ద్వారా ఉదహరించారు. ఈ దీపావళి పర్వదినం ప్రజలందరి జీవితాల్లో సంతోషం, సౌభాగ్యాలను నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి, ప్రగతి పథంలో ప్రకాశించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కాచిగూడ ట్రాఫిక్ పోలీసులకు బ్యాంకు మేనేజర్ అభినందనలు....

**వెలుతురు, హైదరాబాద్ అక్టోబర్ 19 :**



బర్కత్ పురలోని బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ లోకి వెళ్ళే ప్రధాన రహదారి ఆవరణంలో గత కొంత కాలం పాటు గుర్తుతెలియని వ్యక్తి కారు (AP36AU6588, ఫోర్డ్ కార్) పార్కింగ్ చేశాడు. దీంతో బ్యాంకు అధికారులు, సిబ్బంది, ఖాతాదారులు బ్యాంకు లోపలికి వెళ్లాలంటే ఇబ్బందులు పడేవారు. ఇందుకు బ్యాంక్ మేనేజర్ వెంటనే స్పందించి స్థానిక కాచిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు సమాచారం అం దించారు. ఇన్స్ స్పెక్టర్ బి వి. కౌశిక్.. వెంటనే స్పందించి సమస్య పరిష్క రించాలని ట్రాఫిక్ పోలీస్ నారాయణరెడ్డికి ఆదేశించడంతో హుటా హుటిన అక్కడికి చేరుకొని కారు నెంబర్ సహాయంతో ఆ యజమాని సెల్ నెంబర్ కనుక్కొని మర్యాద పూర్వకంగా పిలిపించారు. బ్యాంకు ఆవరణం పార్కింగ్ స్థలంలో తమ కారు పార్కింగ్ చేయడంతో బ్యాంక్ సిబ్బంది ఖాతాదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీంతో కారు యజమాని తమ కారును అక్కడ నుంచి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్, ట్రాఫిక్ పోలీస్ నారాయణ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమ సమస్య పది రోజులపాటు ఉందని పోలీసులకు సమాచారం అందించిన వెంటనే తక్షణమే స్పందించి తమ సమస్య పరిష్కారం చేసిన తెలంగాణ పోలీసుల పరితీరు పట్ల గర్వపడుతున్నానని బ్యాంకు మేనేజర్ తెలిపారు.

## యాదవోంకా ఖదర్.. హైదరాబాద్ సదర్

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 19:**




తెలంగాణ అభివృద్ధిలో యాదవులకు సముచిత స్థానం కల్పించడంతో పాటు, వారికి రాజకీయంగా మరింత ప్రాతినిధ్యం కల్పించేందుకు తన ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దశాబ్దాలుగా యాదవ సోదరులు ఎదురుచూస్తున్న సదర్ ఉత్సవాన్ని తమ ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర పండుగగా గుర్తించిందని ఆయన ప్రకటించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎన్‌టీఆర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించిన సదర్ ఉత్సవ వేడుకలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ నగర అభివృద్ధిలో యాదవ సమాజం పోషిస్తున్న పాత్ర ఎంతో కీలకమని అన్నారు. వారి సహకారంతోనే నగరాన్ని మరింత ముందుకు తీసుకెళ్లగలమని అభిప్రాయపడ్డారు. గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం సదర్ ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యాదవుల ఆకాంక్షను నెరవేర్చిందని తెలిపారు. "తెలంగాణ ప్రభుత్వంలో యాదవులది అత్యంత కీలకమైన పాత్ర. వారికి మరిన్ని అవకాశాలు కల్పించేందుకు పార్టీ అధిష్ఠానానికి సిఫార్సు చేస్తాను" అని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి యాదవులకు రాజకీయ అవకాశాలు కల్పించడంలో ముందుందని గుర్తుచేశారు. హైదరాబాద్ అభివృద్ధి, తెలంగాణ ప్రగతికి యాదవుల సహకారం ఎంతో అవసరమని, అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ప్రకటనతో సదర్ ఉత్సవ ప్రాంగణంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

## ప్రజల కోసం పనిచేయండి ప్రభుత్వ ఆశయం నెరవేర్చండి




కళావేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్స్‌లు పంపిణీ చేసిన కార్యక్రమానికి మంత్రి పొంగులేటి అధ్యక్షత వహించి ప్రసంగించారు. గత ప్రభుత్వం ధరణి పేరిట చేసిన తప్పులను తమ ప్రభుత్వం సరిదిద్దే కార్యక్రమాన్ని చేపట్టిందని దీనిలో భాగంగా 3456 మందికి లైసెన్స్‌లు మంజూరు చేశామని చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచనల మేరకు నిరుద్యోగ యువతను దృష్టిలోపెట్టుకొని రెవెన్యూలో భాగమైన సర్వే వ్యవస్థను పటిష్టం చేసేందుకు ఆలోచించి దరఖాస్తులను ఆహ్వానించామన్నారు. దీనికి బీసీ. ఈబీసీ. ఎస్సీ ఎస్టీ తదితరాలకు చెందిన పదివేల మంది దరఖాస్తు చేసుకోగా ఏడువేల మందికి శిక్షణ ఇచ్చామని వీరిలో 3456 మంది క్షేత్రస్థాయిలో తర్ఫీదు పొంది ఎంపికయ్యారని వీరికి నేడు ముఖ్యమంత్రి చేతుల మీదుగా లైసెన్స్‌లు అందజేస్తున్నామని వివరించారు. నాడు జీపీవో వ్యవస్థ, భూభారతి, సాదాబైనామాల తదతరాల విషయంలో అలక్ష్యం జరిగినందున సుమారు 9.80 లక్షల దరఖాస్తులు వచ్చాయని వీటిని తమ ప్రజా ప్రభుత్వం దశలవారీగా పరిష్కరిస్తోందని అన్నారు. చిన్న అవకతవకలు జరగకుండా, ప్రజలకు వ్యతిరేకంగా పనిచేయకుండా ప్రజా, ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా చిత్తశుద్ధితో పనిచేయాలని మంత్రి పొంగులేటి సర్వేయర్లను కోరారు. మీరు ఈ లైసెన్స్‌లు పొంది సంతోషించినట్లే ప్రజలను కూడా మీ పనులతో సంతోషించేలా చేయాలని తద్వారా ప్రభుత్వానికి పేరుతేవాలని కోరుతూ లైసెన్స్‌డు సర్వేయర్లతో ప్రతిజ్ఞ చేయించారు.

## 'జూబ్లీహిల్స్'లో ఓట్లు చీల్చేందుకే బీఆర్ఎస్ ఈ ఎత్తుగడ వేసింది








బీఆర్ఎస్ రహస్య ఒప్పందం చేసుకుందని ఆయన ఆరోపించారు. ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓట్లు 21 శాతం బీజేపీకి బదిలీ కావడమే వారి కుట్ర రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. "ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కూడా బీఆర్ఎస్ అదే రాజకీయ వ్యూహాన్ని అనుసరిస్తోంది" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఈ రెండు పార్టీల మధ్య పొత్తు రాజకీయాలు కొనసాగుతాయని ఆయన జోస్యం చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓట్లను చీల్చేందుకు బీఆర్ఎస్ చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, రాజకీయాల్లో యువత కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కనీస వయసును 21 ఏళ్లకు తగ్గించేలా రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయసును 18 ఏళ్లకు తగ్గించి దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య స్ఫూర్తిని బలోపేతం చేశారని గుర్తుచేశారు. దేశ సమగ్రతను కాపాడేందుకు రాజీవ్ గాంధీ చార్మినార్ నుంచి ప్రారంభించిన సద్భావన యాత్ర స్ఫూర్తిని కొనసాగించడానికే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి సల్మాన్ ఖుర్షీద్‌కు రాజీవ్ గాంధీ సద్భావన పురస్కారాన్ని సీఎం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తదితర నేతలు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

**-టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు వహించాలి**

**-సీల్ వెల్ కార్పొరేషన్ అధినేత బండారు సుబ్బారావు**

**వెలుతురు, హైదరాబాద్ అక్టోబర్ 19 :**



దీపావళి పండుగ సందర్భంగా ప్రముఖ సామాజిక సేవకులు, సీల్ వెల్ కార్పొరేషన్ అధినేత బండారు సుబ్బారావు తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. దీప కాంతులతో శోభాయమానంగా...సంప్రదాయబద్ధంగా నిర్వహించుకొనే పండుగ దీపావళి అన్నారు. ఈ దీపావళి పండుగ ప్రజలందరి జీవితాల్లో కష్టాలు, చీకట్లు తొలగిపోయి సంతోషాల వెలుగులు ప్రసాదించాలని ఆ దేవున్ని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలందరూ దీపావళి పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని, టపాసులు కాల్చేటప్పు డు జాగ్రత్త వహించాలని ఆయన ఒక ప్రకటనలో సూచించారు.

## బీసీ బంద్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 19:**

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ నిన్న తలపెట్టిన బంద్ ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఓయు లోని ఆర్ట్స్ కళాశాల వద్ద మాట్లాడుతూ ఈ బంద్ లో అన్ని కుల సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా పాల్గొని వారి యొక్క వృత్తులను రోడ్ల పైన ప్రదర్శించారని అన్నారు.బంద్ లో స్వయంగా పాల్గొని సహకరించిన కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ సిపిఎం సిపిఐ టీజేఎస్ ఆప్ టిఆర్పీ మరియు ప్రజాసంఘాలైన ఎమ్మార్పీఎస్ మాల మహానాడు గిరిజన సంఘాలకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు చేస్తున్నట్లు లింగంగౌడ్ పేర్కొన్నారు. బీసీ యువజన సంఘం నాయకులు గూడూరు భాస్కర్ ఈడిగ శ్రీనివాస్ ఉన్నారు

## నిర్మల్ చిత్ర కళాకారులకు ఆత్మీయ సత్కారం...






**వెలుతురు, హైదరాబాద్ అక్టోబర్ 19 :**

సుస్వర సుగుణ కళాభారతి సాంస్కృతిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్మల్ చిత్ర కళాకారులకు ఆత్మీయ సత్కార కార్యక్రమం ఆదివారం గానసభలో కళా దీక్షితులు కళ వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ స్థాపకులు, చిత్రకళా కారులు, గాయకులు, జీహెచ్ఎంసీ విశ్రాంత ఉన్నతాధికారి డాక్టర్ రవిమన్యు నిర్వహణలో సీని సంగీత విభావరి జరిగింది. గాయనీ గాయకులు రాగరేక, శశిరేఖ, స్వర్ణ, శ్రీరాణి, సి.వి.రావు, రవిమన్యు తదితరులు ఆపాత మధురమైన పాటలను మధురంగా ఆలపించి ప్రేక్షకులను అలరింపజేశారు. అనంతరం జరిగిన సభ కార్యక్రమానికి వంశి సంస్థల అధినేత డాక్టర్ వంశీరామరాజు, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మలు ముఖ్య అతిథిగా హాజరై నిర్మల్ చిత్ర కళాకారులను సత్కరించి అభినందనలు తెలిపారు. నిర్మల్ చిత్రకళ నైపుణ్యం ఎంతో గొప్పది అన్నారు. వారి కళా ప్రతిభను గుర్తించి సత్కరించడం మంచి సాంప్రదా యమని సంస్థ నిర్వాహకులు రవిమన్యును అభినందించారు. ఈ సందర్భంగా సంస్థ పక్షాన అతిథులు పేదలకు బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వినయ్ కుమార్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వైన్స్ షాప్ టెండర్లకు ఈ నెల 23 వరకు గడువు పొడగింపు

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 19:**
బీసీ బంద్, బ్యాంకులు బంద్ లతో మద్యం షాపుకు దరఖాస్తులు వేసే ఆశావహులు రాలేకపోయామని, వారు చేస్తున్న విజ్ఞప్తి మేరకు దరఖాస్తులు స్వీకరించడానికి గడువు పెంచుతున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ తెలిపారు ఈనెల 23న కలెక్టర్ల సమక్షంలో జరగాల్సిన మద్యం షాపుల డ్రా ను వాయిదా వేస్తున్నట్లు ఎక్సైజ్ కమిషనర్ సి. హరికిరణ్ తెలిపారు. ఈనెల 23 వరకు మద్యం షాపులకు దరఖాస్తులను స్వీకరిస్తామని,ఈనెల 27వ తేదీన కలెక్టర్ల సమక్షంలో మద్యం షాపులకు డ్రాలు తీయనున్నట్లు పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి వాకిటి శ్రీహరి



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 19:**
తెలంగాణ ప్రజలకు దీపావళి పండుగ ప్రత్యేకం అన్నారు దీపావళి సందర్భంగా ప్రజలంతా గౌరమ్మ అనుగ్రహం కోసం ప్రతి ఇంట్లో చిన్నపెద్ద అంతా కలిసి నోములు నోచుకోంటారు గౌరమ్మ అనుగ్రహంతో ప్రజల జీవితాల్లో చీకటిని పారద్రోలుతూ ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆకాక్షించారు పర్యావరణానికి హితంగా అందరు ఆనందంగా దీపావళి జరుపుకోవాలని కోరుకున్నారు

# దీపావళి పండుగ సందర్భంగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుభాకాంక్షలు



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 19:**
దీపావళి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగులు, వృద్ధుల సంక్షేమ, ట్రాన్స్‌జెండర్ల సాధికారత సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు తెలంగాణ ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శు భాకాంక్షలు తెలిపారు. దీపాల పండుగ చీకటి పై వెలుగు విజయంగా నిలుస్తుందని, ఈ పర్వదినం ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు, నూతనోత్సాహం, అభ్యుదయ కాంతులు నింపాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమం, సమానత్వం, సామాజిక న్యాయం పట్ల కట్టుబడి ఉన్న ప్రస్తుత ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. దీపావళి వెలుగులు ప్రతి గృహాన్ని ప్రకాశవంతం చేయడమే కాకుండా, ప్రతి మనసులో ఐక్యత, స్నేహభావం, సానుకూలతను వెలిగించాలని ఆయన కోరుకున్నారు. తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉండాలని, వారి జీవితాలు శాంతి, సౌభాగ్యంతో మెలగాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు బి.ఫామ్ అందజేసిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 19:**
జూబ్లీహిల్స్ నియోజక వర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ బి.ఫామ్ అందజేసిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్...

# బిసి బంద్ ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు, పేరున ధన్యవాదాలు

**- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లెపల్లి స్వామి గౌడ్**



**వెలుతురు, హైదరాబాద్ అక్టోబర్ 19 :**
బీసీ బందు విజయవంతం అయిన సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వద్ద బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లెపల్లి స్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఆది వారం విలేకరుల సమావేశం నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిసి జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీని వాస్ గౌడ్ రావడం జరిగింది. ఈ సంద ర్భంగా బీసీ విద్యార్థి స్వామి గౌడ్ మా ట్లాడుతూ శనివారం జరిగిన బీసీ బంద్ లో పాల్గొని విజయవంతం చేసిన అన్ని విద్యార్థి సంఘాలకు, టీచింగ్ – నాన్ టీచింగ్ ఫ్యాకల్టీకి, అన్ని రాజకీయ పార్టీల కు, ప్రజాసంఘాలకు, లెఫ్ట్, దళిత, గిరిజన, ఆదివాసి,కవులకు, కళాకా రులకు, మేధావులకు, అన్ని విద్యా సంస్థల అధిపతులకు, వ్యాపార సంస్థల అధిపతులకు, మీడియా పాత్రికేయులకు, పోలీస్ సిబ్బందికి బిసి బంద్ కు సహకరించిన ప్రతి ఒకరికి పేరు, పేరున బొల్లెపల్లి స్వామి గౌడ్ ప్రత్యేక ధన్యవా దాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ చారి, కనకాల శ్యామ్ కురుమ, కౌశిక్, గణేష్, గూడూరు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# థాయ్‌లాండ్‌లో హై రేంజ్ వరల్డ్ రికార్డ్స్ 2025 పుస్తక ఆవిష్కరణ




**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 19:**
ప్రపంచవ్యాప్తంగా విశేష గుర్తింపు పొందిన హై రేంజ్ వరల్డ్ రికార్డ్స్ 2025 పుస్తకాన్ని థాయ్‌లాండ్‌లోని పట్టాయా నగరంలో శనివారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని యూ బ్లడ్ ఫౌండర్ డాక్టర్ జై జగదీష్ బాబు యలమంచిలి, సుమన్ పల్లె, మావీ, సుచీ సంయుక్తంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ హై రేంజ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ ప్రతిభావంతులైన వ్యక్తులు, సంస్థలు, సామాజిక కార్యకర్తలు, కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఈ పుస్తకాన్ని ప్రతీ ఏటా వెలువరించుతుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో సాధన చేసిన వ్యక్తుల రికార్డులు, ప్రేరణాత్మక కథనాలు ఈ ఎడిషన్‌లో చోటు చేసుకున్నాయని వారు పేర్కొన్నారు. పుస్తక ఆవిష్కరణ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు అంతర్జాతీయ ప్రతినిధులు, విశిష్ట అతిథులు పాల్గొని హై రేంజ్ వరల్డ్ రికార్డ్స్ బృందాన్ని అభినందించారు.

# "కర్తవ్య భవన్" లోకి కేంద్ర మంత్రి బండి సంజయ్"









**న్యూఢిల్లీ వెలుతురు అక్టోబర్ 19:**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం రోజున తన శాఖ కార్యాలయాన్ని కర్తవ్య భవన్ లోకి మార్చారు. సెంట్రల్ విస్టా రీ డెవలప్ మెంట్ ప్రాజెక్టులో భాగంగా నూతనంగా నిర్మించిన "కామన్ సెంట్రల్ సచివాలయం" ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ గత ఆగస్టు 6న ప్రారంభించిన సంగతి తెలిసిందే. సుమారు 1.5 లక్షా చదరపు మీటర్ల ఫ్లింట్ ఏరియా కలిగి ఉన్న ఈ భవనం, రెండు బేస్‌మెంట్‌లతో పాటు 7 అంతస్తులుగా నిర్మించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షాతోపాటు సహాయ మంత్రి నిత్యానందరాయ్ కార్యాలయాలు ఇప్పటికే కర్తవ్య భవన్ లోని లెవెల్ 5లోకి మారాయి. దీపావళి సందర్భంగా ఆదివారం రోజు మంచి మహూర్తం ఉండటంతో బండి సంజయ్ పూజారుల వేద మంత్రోచ్చారణల కర్తవ్య భవన్ లోకి మధ్య అడుగుపెట్టారు. కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తనకు కేటాయించిన సీట్లో ఆశీసునలయ్యారు.

# ఘనంగా కల్లుగీత కార్మిక సంఘం 68వ వార్షికోత్సవాలు.

- కవులు, రచయితలు, కళాకారుతో ఆత్మీయ సమ్మేళనం.
- మారుతున్న కాలానికనుగుణంగా వృత్తిలో మార్పులు తేవాలి
- కేజీకేఏస్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ రమణ..
- రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో రాణించాలి
- రాష్ట్ర కేజీకేఏస్ వార్షికోత్సవ సభలో గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ చిలువేరు










**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 19:**
కల్లుగీత కార్మిక సంఘం 68వ వార్షికోత్సవాలు ఆదివారం రోజున సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని ఐలమ్మ ఆర్ట్ గ్యాలరీలో ఘనంగా నిర్వహించడం జరిగింది. రాష్ట్రంలోని ప్రముఖ కవులు, రచయితలు, కళాకారులు 50 మంది పాల్గొని కళాకారులు పాల్గొని కల్లుగీత వృత్తి లో పడుతున్న ఇబ్బందులు, తాటి ఈత చెట్ల ఔన్నత్యాన్ని తెలియజేస్తూ పాటలు, కవితలు వినిపించారు. మేకపోతుల వెంకటరమణ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు అనేక మార్పులు జరుగుతున్నాయని కల్లుగీత వృత్తిలో కూడా ఆధునీకరణ తీసుకురావాలని అందుకు ప్రభుత్వాలు పూనుకోవాలన్నారు. రాష్ట్రంలో కోటి తాటి ఈత చెట్ల సంపద ఉన్నదని ఐదు లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. ప్రకృతి పానీయం కల్లు, నీరా ఆరోగ్యానికి ఎంతో మంచిదని, తాటి ఈత చెట్ల ద్వారా అనేక ఉత్పత్తులు తయారు చేయవచ్చని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు అనేక హక్కులు సంఘం ద్వారా సాధించుకున్నామన్నారు. సొసైటీలు, గీచే వానికే చెట్టు పథకం, పెన్షన్, ఎక్స్‌గ్రేషియా, చెట్ల పెంపకానికి భూమి, నీరా కేఫ్, ప్రమాద నివారణకు సేఫ్టీ కిట్టు లాంటి కొన్ని సమస్యలు సాధించుకున్నామన్నారు. తెలంగాణ ప్రజా సంస్కృతిక కేంద్రం అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి ఎంతో గొప్పదని అన్నారు. కల్లుగీత కార్మికుల కష్టాలను పరిష్కార మార్గాలను పాటలు, కవిత్వం, రచనల ద్వారా సమాజానికి తెలియజేయాలని కళాకారులకు విజ్ఞప్తి చేశారు. కల్లుగీత వృత్తిలో ప్రమాదాలు జరిగిన వారికి ఉచిత వైద్య సేవలు అందిస్తున్న సుప్రజ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శిగ విజయ్ కుమార్ గౌడ్ కి, వృత్తిలో మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం మరియు పిల్లల చదువుల కోసం ఆర్థిక సహాయం అందిస్తున్న కానా సంస్థకు అభినందనలు తెలియజేసి వారి ప్రతినిధి నాతి గణేష్ గౌడ్ ని ప్రముఖ పాటల రచయిత సింగర్ మానుకోట ప్రసాద్ గౌడ్ ని గోపా మహబూబాబాద్ డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మి గౌడ్ ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ ఐలి వెంకన్న గౌడ్, ఎలికట్టె విజయ్ కుమార్ గౌడ్, అంబాల నారాయణ గౌడ్, వంగ సదానందం గౌడ్,వివిధ కుల సంఘాల రాష్ట్ర నాయకులు, కేజీకేఏస్ రాష్ట్ర కమిటీ నాయకులు, సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# ఈ దీపావళి ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపాలి

**ఒక్కో దీపాన్ని వెలిగిస్తూ చీకటిని తరిమేసే దీపాల పండుగ దీపావళి**

**ఆ లక్ష్మీదేవి కృపాకటాక్షాలతో ప్రతి ఇల్లు సకల శుభాలు, సిరి సంపదలతో వెల్లివిరియాలనీ ప్రార్థిస్తున్న**

**రాష్ట్ర ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు**

**రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డాక్టర్. రేఖ బోయలపల్లి**



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 19:**
ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డాక్టర్. రేఖ బోయలపల్లి. "ఒక్కో దీపాన్ని వెలిగిస్తూ చీకటిని తరిమేసినట్టుగానే మనుషుల్లో అజ్ఞానమనే చీకటిని తొలగిస్తూ జ్ఞాన వెలుగులు నింపే దీపాల పండుగ దీపావళి" అని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డాక్టర్. రేఖ బోయలపల్లి పేర్కొన్నారు. ఈ దీపావళి ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపాలనీ, ఆ లక్ష్మీదేవి కృపాకటాక్షాలతో ప్రతి ఇల్లు సకల శుభాలు, పాడి పంటలు, సిరిసంపదలతో, ఆయురారోగ్యాలతో వెల్లివిరియాలనీ ఆకాంక్షించారు. పిల్లలు, పెద్దలు పటాకులు కాల్చేటప్పుడు ప్రభుత్వం సూచించిన జాగ్రత్తలు పాటిస్తూ ఈ దీపావళి పండుగ అత్యంత ఉత్సాహంగా జరుపుకోవాలని సూచించారు. రాక్షస సంహారంతో చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ పురస్కరించుకుని మరొక్కమారు ప్రజలకు డాక్టర్. రేఖ బోయలపల్లి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



# రోడ్డు ప్రమాదంలో మరణించిన హోమ్ గార్డ్ ఉపేంద్ర చారికి నివాళి

**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 19**
రామన్నపేటలో విధి నిర్వహణలో భాగంగా వాహనాల తనిఖీ చేస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన హోంగార్డు కూరెళ్ళ ఉపేంద్ర చారి దశదినకర్మ సందర్భంగా సిపిఎం సిరిపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో నివాళులర్పించి కుటుంబానికి సంఘీభావం తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మేక అశోక్ రెడ్డి, శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, ఉపేంద్ర చారి తండ్రి శంకరాచారి, సోదరుడు సదానంద చారి, కూరెళ్ళ కుమార్, పున్న దత్తాద్రి, రాపోలు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# యాదవులకు సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు

తెలంగాణ యాదవ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ రాష్ట్ర అధ్యక్షులు మన్యబోయిన కృష్ణ యాదవ్





**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 19:**
హైదరాబాద్ ఇంద్ర పార్క్ దగ్గర శ్రీకృష్ణ సదర్ పండుగ ఘనంగా జరిగింది. మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ , ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి లు యాదవులను కొనియాడారు. యాదవులు సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు కలిగి ఉన్నారని, హైదరాబాద్ లో ఉన్నయావత్ యాదవులు నమ్మకానికి మారుపేరని పెద్ద ఎత్తున కొనియాడారు.. మంత్రివర్యులు వాకాటి శ్రీహరి. పొన్నం ప్రభాకర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ వివేక్ వెంకటస్వామి. దీపావళి సదర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీజీవో స్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ యాదవ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ రాష్ట్ర అధ్యక్షులు మన్యబోయిన కృష్ణ యాదవ్ కార్యదర్శి చోళ ఓం ప్రకాష్ యాదవ్. బడేటి చిన్న యాదవ్ కన్నెబోయిన రమేష్ యాదవ్ నక్క తేజ యాదవ్ మన్యమైన గోపాల్ యాదవ్. మన్నెబోయిన విజయ్ కుమార్ యాదవ్. మల్లేష్ యాదవ్. ఎంబి దుర్గా మాధవి యాదవ్. కల్పనా ప్రభాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకలు.

- శుభాకాంక్షలు తెలిపిన జన్న రాజు



**మేడిపల్లి అక్టోబర్ 19 వెలుతురు:**
మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకలు ఆదివారం బోడుప్పల్ పరిధిలోని వేదిక కాన్వెన్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోడుప్పల్ కార్పొరేషన్ 13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జన్న రాజు ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో తరలివచ్చిన అభిమానులు వజ్రేష్ యాదవ్ ను గజామలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## షిరిడి నగర్ లో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్..



**కూకట్ పల్లి అక్టోబర్ 19 వెలుతురు:**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని షిరిడి నగర్ లో డ్రైనేజ్ నాలా సంబంధించి పలు సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ ఆదివారం కాలనీలో పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ షిరిడి నగర్ కాలనీ లో ఓపెన్ నాలా కు రిటైనింగ్ వాల్ కొంతమేర పెండింగ్ ఉందని సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలో రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కాలనీ వాసులు కాలనీ అసోసియేషన్ కార్యాలయాన్ని నిర్మించుకుంటామని కార్పొరేటర్ కి తెలియచేయగా సానుకూలంగా స్పందించిన ఆయన అసోసియేషన్ ఆఫీస్ నిర్మాణం కొరకు తగిన సాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిరిడి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సిహెచ్ శ్రీధర్, వైస్ ప్రెసిడెంట్ అమరేందర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ మూర్తి, ట్రెజరర్ ప్రవీణ్ సింగ్, సభ్యులు చంద్రమౌళి, ప్రకాష్, ఉదయ్ కిరణ్, సాయిబాబా, రాజేష్, సురేష్ బాబు, రమేష్, రాంగోపాల్, ఆనందబాబు, మూల్చంద్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ, దేశహితం కోసమే ఆర్ఎస్ఎస్ వందేళ్లుగా పనిచేస్తుంది...

### వ్యక్తి నిర్మాణం ద్వారా మెరుగైన సమాజం, దేశ నిర్మాణం జరగాలన్నదే ఆర్ఎస్ఎస్ లక్ష్యం







**కరీంనగర్ వెలుతురు అక్టోబర్ 19:**
సమాజ దేశహితం కోసం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వందేళ్లుగా పని చేస్తుందని , వ్యక్తి నిర్మాణం ద్వారా మెరుగైన సమాజం, దేశ నిర్మాణం జరగాలన్నదే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ జిల్లా సహకార్యవాహ ఉచ్చిడి పద్మారెడ్డి తెలిపారు. . ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆదివారం రోజున ఆర్ ఎస్ ఎస్ మానకొండూర్ ఖండ ఆధ్వర్యంలో పథసంచలన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాల న్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి సర్రఫ్. రామకృష్ణ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ .(నీటిపారుదల శాఖ). తో పాటు మొగిలి సంపత్ జిల్లా సేవా ప్రముక్ మల్లికార్జున స్వామి, జిల్లా వ్యవస్థ ప్రముక్ గీకూరు శ్రీనివాస్ జిల్లా ప్రచార ప్రముక్ మానకొండూరు ఖండ స్వయంసేవకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

**- ఆర్ఎస్ఎస్ కరినగర్ విభాగ్ సహ వ్యవస్థ ప్రముఖ్ దావులూరి మురళి దర్ జి**





**కరీంనగర్ వెలుతురు అక్టోబర్ 19:**
ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆదివారం రోజున రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వేములవాడ ఖండ ఆధ్వర్యంలో విలాసాగర్ గ్రామ పురవీధుల గుండా పథసంచలన్ కార్యక్రమం జరిగింది. అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాల మైదానంలో జరిగిన సమావేశానికి ప్రధాన వక్తగా విచ్చేసిన ఆర్ఎస్ఎస్ కరినగర్ విభాగ్ సహా వ్యవస్థ ప్రముఖ్ దావులూరి మురళి దర్ జీ పాల్గొని స్వయం సేవకులకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ1925లో విజయదశమి రోజున ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని తెలిపారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలన్నారు ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విలాసాగర్ ఉపమండల, పరిసర గ్రామాల స్వయం సేవకులు వివిధ సంఘ క్షేత్రాల కార్యకర్తలు పాల్గొన్నారని ఖండ కార్యవాహ కొండం పుల్లారెడ్డి తెలిపారు.



### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి

**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 19**
మండలం నీర్నంల గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని (ఎన్ డి సి ఎం ఎస్) సింగిల్ విండో చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి ప్రారంభించినారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని చివరి గింజ వరకు ప్రభుత్వం వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని రైతులు వరి ధాన్యాన్ని అరబెట్టుకొని మాచర్ వచ్చే విధంగా చూసుకోవాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం జానీ క్లస్టర్ సిసి గోగు వెంకన్న గ్రామ ఎన్ డి సి ఎం ఎస్ ఇంచార్జ్ కొత్త గణేష్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల నరసింహ గ్రామ పెద్దలు గ్రామ రైతులు ఆవుల సత్యనారాయణ, ఆవుల నరసింహ, ఆవుల భగవంతం, చల్ల సత్య, ప్రకాష్,నోముల చిరంజీవి, గోగు సత్యనారాయణ, పాక నరసింహ, ఆవుల అశోక్,కడారి వెంకన్న, సుర్వి వెంకన్న, శ్రీనివాస్ రెడ్డి,నాగటి గణేష్,ఆవుల మల్లేశం, చిప్పలపల్లి కిష్టయ్య, దాసరి శ్రవణ్ కుమార్, నాగటి మచ్చ గిరి తదితరులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక




**మునుగోడు, అక్టోబర్ 19 (వెలుతురు):**
రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరిచిన మునుగోడు మహాత్మ జ్యోతిబా పూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాల 8వ తరగతి విద్యార్థిని పి.వైష్ణవి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు మైత్రి గ్రౌండ్ లో జరిగిన ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో అండర్-14 పోటీల్లో ఆ బాలిక ప్రతిభకనబరిచి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్య తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనపరచడానికి సహకరించిన పీఈటీ నాగమణి,విజయ లను, అలాగే జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థిని పి.వైష్ణవి లను ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు అభినందించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా జట్టు కబడ్డీ పోటీలలో అద్భుత ప్రదర్శనతో తృతీయ స్థానంలో నిలిచినట్లు పేర్కొన్నారు.



# కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఉదారత....

## ఒక కోటి 50 లక్షల సొంత నిధులతో కస్తూర్బా బాలికల పాఠశాల లో మౌలిక సదుపాయాలు...

## కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి లు ప్రారంభించారు




**మర్రిగూడ వెలుతురు అక్టోబర్ 19:**

కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ భారీ ఉదారత చాటుకుంది.. ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా మరిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో 1 కోటి 50 లక్షల సొంత నిధులతో మౌలిక సదుపాయాలను కల్పించింది. 9 నూతన తరగతి గదులు, 36 బాత్రూంలు, రెండు ఎకరాల ప్లే గ్రౌండ్ మొదలుగునవి ఆదివారం రోజున కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి , మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి లు ప్రారంభించారు.తమ పాఠశాలను సొంత నిధులతో అత్యాధునిక హంగులతో నిర్మించిన భవనాలను ప్రారంభించడానికి వచ్చిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులకు కోలాటాలతో నృత్యాలతో కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థినులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం గుమ్మడికాయ కొట్టి తరగతి గదులను కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు స్వయంగా భోజనం వడ్డించి వారితో పాటు కలిసి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి లు మాట్లాడారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ మునుగోడు ప్రజలందరిదీ విద్య వైద్యం విషయంలోనే కాదు ఏ సమస్య ఉన్నా కూడా పరిష్కరించడానికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ సిద్ధంగా ఉంది మర్రిగూడ కస్తూరిబా పాఠశాల ఒక్కటే కాదు మనుగోడు నియోజకవర్గం లో ఉన్న 18 రెసిడెన్షియల్ పాఠశాలలలో ఉన్న సమస్యలను కూడా పరిష్కరిస్తాం ప్రతి ఒక విద్యార్థిని విద్యార్థులు బాగా కష్టపడి చదివి మీ తల్లిదండ్రులకు పేరు తెస్తూ ఈ ప్రాంతానికి కూడా పేరు తీసుకురావాలి విద్యార్థులను ప్రోతించడానికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఎప్పుడు ముందుంటుంది రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గంలో తండ్రులు కోల్పోయిన ఎంతో మంది పిల్లలకు పోస్ట్










ఆఫీస్ లో లక్ష రూపాయల డిపాజిట్ చేస్తూ సహాయం చేశారు కొందరు నన్ను ఎంపీగా పోటీ చేయమని అన్నారు.. సేవ చేయాలంటే పదవులు అవసరం లేదు మంచి మనసుంటే చాలు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ కస్తూరిబా గాంధీ విద్యాలయంలో చదివే విద్యార్థులకు శుభాకాంక్షలు నియోజకవర్గంలో మొత్తం 18 రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి ఈ పాఠశాలకు వచ్చినప్పుడు విద్యార్థులు వాళ్ళ బాధలు చెబితే నాకు భాధేసింది ఆరోజే అనుకున్న ఏదో ఒక చోట ప్రారంభించాలని కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి పదివేల మందికి పరీక్షలు నిర్వహించి 1500 మందికి ఆపరేషన్లు చేయించాం మునుగోడు ప్రజల తరఫున కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మికి ప్రత్యేక అభినందనలు ఆడపిల్లలంటే మహాలక్ష్మి లు త్యాగానికి మారుపేరు మహిళలు ఈ ప్రపంచంలో తల్లి ప్రేమను మించింది లేదు ఇప్పటి విద్యార్థులే రేపటి మన భవిష్యత్తు, వీరికి ఎంత చేసిన తక్కువే చదువుతోపాటు మానసిక దృఢత్వం, శారీరక వ్యాయామం చాలా ముఖ్యం చదువు విషయంలో పిల్లలపై ఎక్కువగా ఒత్తిడి తీసుకురాకూడదు చదువుతోపాటు క్రమశిక్షణ, సమాజం పట్ల అవగాహన ను పెంపొందించాల్సిన బాధ్యత టీచర్లతో పాటు పాటు తల్లిదండ్రులకు కూడా ఉంటుంది మద్యం, డ్రగ్స్ తో యూత్ పెడదోవ పడుతున్నారు అందుకే ఒకవైపు టీచర్లు మరోవైపు పేరెంట్స్ పిల్లల విషయంల చాలా జాగ్రత్తగా ఉండాలి పిల్లల్ని తల్లిదండ్రులు అనుక్షణం పరిశీలిస్తూ ఉండాలి ప్రతి విద్యార్థి పై టీచర్లకు సునిషిత పరిశీలన ఉండాలి ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో పాటు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిగతా పాఠశాలలో కూడా మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం అన్ని రంగాలలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరం కష్టపడదాం ఇక్కడున్న మహాలక్ష్మి లందరికీ ముందస్తు దీపావళి శుభాకాంక్షలు విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదువుకొని తల్లిదండ్రులకు




పేరు తీసుకురావాలి కస్తూరిబా బాలిక పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా, 14 మంది సిబ్బందికి చాలా తక్కువ వేతనాలు వస్తున్నాయని నా దృష్టికి తీసుకువచ్చారు, ప్రభుత్వంతో మాట్లాడి వాళ్ళ వేతనాల పెంపు కోసం కృషి చేస్తాను, ప్రభుత్వం వాళ్ల వేతనాలు పెంచే వరకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ప్రతినెల వాళ్ళ అకౌంట్లోకి 5000 రూపాయల చొప్పున 14 మందికి 70 వేల రూపాయలు ఇస్తాను.






## సంగారెడ్డి జిల్లా మాడ్గి ఆర్టీఏ చెక్‌పోస్టుపై ఏసీబీ దాడులు

- అక్రమ వసూళ్ల ఆరోపణలపై సోదాలు...

- లెక్కల్లో చూపని రూ.42,300 స్వాధీనం...



**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 19:**
రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీఏ చెక్‌పోస్టులపై ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. చెక్‌పోస్టుల వద్ద అక్రమ వసూళ్లు జరుగుతున్నాయనే సమాచారంతో ఏసీబీ దాడులు కొనసాగుతున్నాయి. సంగారెడ్డి జిల్లాలోని మాడ్గి ఆర్టీఏ చెక్‌పోస్టుపై జరిగిన సోదాల్లో ఏసీబీ అధికారులు లెక్కల్లో చూపని రూ.42,300 ల నగదును స్వాధీనం చేసుకున్నారు. సంగారెడ్డి జిల్లా మొగుడం పల్లి మండలం మాడ్గి అంతరాష్ట్ర ఆర్టీఏ చెక్‌పోస్టుపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. మెదక్ రేంజ్ ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడుల్లో లెక్కల్లో చూపని రూ.42,300 నగదు స్వాధీనం చేసుకున్నారు. కర్ణాటక, మహారాష్ట్రల నుండి వచ్చి పోయే లోడెడ్ వాహనాల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని ఏసీబీకి వచ్చిన సమాచారం మేరకు ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. చెక్‌పోస్టులో విధులు నిర్వహిస్తున్న ఎంవిఐ కిరణ్ కుమార్ ప్రైవేట్ వ్యక్తిని పెట్టుకొని అక్రమ వసూళ్లు చేస్తున్నట్లు దర్యాప్తులో తేలిందని ఏసీబీ అధికారులు వెల్లడించారు. అదేవిధంగా ఉన్నతాధికారులు జారీ చేసిన డ్యూటీ రిజిస్టర్‌ను నిర్వహించకుండా స్వయంగా తమకు అనుకూలంగా డ్యూటీ చార్ట్ సిద్ధం చేసుకొని డ్యూటీలు నిర్వహిస్తున్నట్లు మా దృష్టికి వచ్చినట్లు ఏసీబీ డిఎస్పీ సుదర్శన్ తెలిపారు.



# కమ్యూనిస్టులు పురోగమన శక్తులు

**అసమానతలు లేని సమాజం కోసం యువత ఉద్యమించాలి.**

**విశ్వ మానవాళిలో మహోన్నతమైన సిద్ధాంతం కమ్యూనిజం.**

**సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం.**

**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 19**
ఘనంగా యువ కమ్యూనిస్టులు సమ్మేళనం దేశంలో పెట్టుబడిదారీ విధానం వలన ప్రజల్లో అసమానతలు పెరుగుతున్నాయని, ప్రజలకు కనీస అవసరాలు కల్పించాలని పాలక విధానాలకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక మండల కేంద్రంలో యువ కమ్యూనిస్టుల సమ్మేళనం జరిగింది. సమ్మేళనం ప్రారంభానికి ముందు రామన్నపేటలో యువత భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అమరవీరులకు నివాళు లర్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన తమ్మినేని వీరభద్రం ప్రారంభ సూచికంగా పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ కమ్యూనిస్టులు పురోగమిశక్తులుగా అవతరిస్తున్నారని శ్రీలంక వంటి పరిణామాలే నిదర్శనం అని అన్నారు. ప్రజలకు విద్య వైద్యం కనీస అవసరాలు తీర్చలేని స్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయని ఎన్నికల్లో గెలవడం కోసం అమలు కానీ ఆచరణ లేని హామీలిచ్చి గెలిచాక ప్రజల్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేసి ప్రజా వ్యవస్థను చిన్నబిన్నం చేస్తున్నాయని తెలిపారు. నాటునుండి నేటి వరకు ప్రజల కోసం ప్రాణాలను తృణప్రాయం చేసి పోరాటం జరుగుతున్నది కమ్యూనిస్టులే అని బిజెపికి ప్రజా



సమస్యలపై పోరాడిన చరిత్ర లేదని స్వాతంత్ర దిమానికి ద్రోహం చేసి నేడు మేము దేశభక్తులు అని అబద్ధ ప్రచారం చేస్తున్న ఆర్ఎస్ఎస్ ను యువత తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సమాజంలో జరుగుతున్న అంతరాలు అసమానతలపై యువ కమ్యూనిస్టులు సంఘటితంగా పోరాడాలని అన్నారు.యువత ప్రశ్నించకుండా సమాజం ముందుకెళ్లదు. ఎండి జహంగీర్ దోపిడి వ్యవస్థ పై యువత ప్రశ్నించకుండా పోరాడకుండా ఉంటే సమాజం తిరోగములలో ఉంటుందని అలాంటి వ్యవస్థను కూల్చేందుకు యువత ముందుకు రావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు.మనువాదం మతోన్మాదం పేరుతో బిజెపి ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టి విభజన రాజకీయాలు చేస్తుందని అది సామాజిక న్యాయానికి సమానత్వానికి వ్యతిరేకం అని అన్నారు. రిజర్వేషన్ల అంశంలో అది తేలిపోయిందని స్పష్టం చేశారు. యువత మతఉన్మాదానికి మారకద్రవ్యాలకు దూరంగా ఉంటూ విశ్వమానవాళిలో ఉన్నతమైన సిద్ధాంతం మాక్సిజన్ అవగాహన చేసుకోవాలని రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కమ్యూనిస్టులను గెలిపించేందుకు, గ్రామాలు అభివృద్ధి చెందేందుకు పాటుపడాలని పిలుపునిచ్చారు. సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ సమ్మేళనంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బలుగూరి అంజయ్య, వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, బోయిని ఆనంద్, కందుల హనుమంతు, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గొరిగి సోములు, నాగటి ఉపేందర్, గన్నేబోయిన విజయభాస్కర్, మీర్ కాజా అలీ, భావండ్లపల్లి బాలరాజు, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు శానకొండ రామచంద్రం, మెట్టు శ్రవణ్ కుమార్, ప్రజానాట్యమండలి జిల్లా



అధ్యక్షులు గంటపాక శివకుమార్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషలతో ఉండాలి


**నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఏఐబీఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్**



**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 19:**
లక్ష్మీదేవి ఆశీస్సులతో లోక కల్యాణం జరిగి ప్రజలందరూ సుఖసంతోషలతో ఉండాలని, రైతులందరు పడి పంటలతో కళకళలాడలని, వ్యాపార వర్గాలు లాభాల బాట పట్టి ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ నియోజకవర్గ ప్రజలకు సంగారెడ్డి జిల్లా అల్ ఇండియా బంజారా సేవ సంఘ్ అధ్యక్షుడు, యువ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ నాయక్ దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. మూడు రోజులు జరిగే పర్వదిన వేడుకల్లో ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తూ టపాసులు కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## లక్ష్మీదేవి ఆశీర్వాదాలు అందరిపై ఉండాలి

**బీజేవైఎం మాజీ అసెంబ్లీ కన్వీనర్ నరేష్ పాటిల్...**



**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 19:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ బీజేవైఎం మాజీ అసెంబ్లీ కన్వీనర్ నరేష్ పాటిల్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, “దీపాల పండుగ ప్రతి ఇంటికి ఆనందం, సుఖశాంతి, ఐశ్వర్యం నింపాలని, ఆ మాతా లక్ష్మీదేవి ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ మన అందరిపై ఉండాలని కోరుకుంటున్నాను” అని తెలిపారు. అదేవిధంగా ఆత్మీయ హిందూ బంధువులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

